# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

## విభిన్న ప్రతిభావంతులు(దివ్యాంగుల)బ్యాక్‌లాగ్ ఉదోగ్యాల ప్రకటన

## (నోటిఫికేషన్ నెం; ఎ/1253/యస్.ఆర్.డి./2025)

వివిధ శాఖలలోని విభిన్న ప్రతిభావంతుల (దివ్యాంగుల) బ్యాక్‌లాగ్ ఉద్యోగ నియామకం గురించి ఉమ్మడి కర్నూలు (కర్నూలు మరియు నంద్యాల) జిల్లాకు చెందిన అర్హులైన అభ్యర్థుల నుండి ఈ క్రింది తెలిపిన వివిధ కేటగిరీలకు రిజర్వు చేయబడిన బ్యాక్‌లాగ్ పోస్టులకై ఆఫ్‌లైన్ ద్వారా ధరఖాస్తులు ప్రత్యక్షంగా ఆహ్వానించడమైనది. ధరఖాస్తులు స్వీకరించు తేది: 18-03-2026 నుండి 15 పనిదినాలు అనగా చివరి తేది31-03-2026 సాయంత్రం 5.00 గంటలలోపు (కార్యాలయపు పని దినములలో) సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల మరియు వయో వృద్ధుల సంక్షేమశాఖ, కలెక్టరు కాంప్లేక్స్, కర్నూలునకు సమర్పించవలెయును.

**డి.యస్.సి. పరిధిలోని ఉద్యోగాల సంఖ్య : (09) వాటి అవసరమైన విద్యార్హతలు :**

| క్రమ సంఖ్య | డిపార్టుమెంట్ పేరు | పోస్టుల వివరములు | విద్యార్హత | అంధులు | బధిరులు | శారీరక దివ్యాంగులు | యం.డి. (ఆటిజం, మేధోవైకల్యం, నిర్దిష్ట అభ్యాసం వైకల్యం, మానసిక అనారోగ్యం, బహుళ వైకలక్యము) | మొత్తము |
|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) |
| 1 | జాయింట్ కమీషనర్ ఆఫ్ లేబరు, కర్నూలు | జూనియర్ అసిస్టెంట్ | గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయము నుండి ఎదైన డిగ్రీ (గ్రాడ్యుయోషన్) ఉత్తీర్ణత. | - | - | 01- జనరల్ | - | 01 |
| 2 | సూపరిన్‌టెండెంట్, గవర్నమెంట్ రిజినల్ కంటి వైద్యశాల, కర్నూలు. | జూనియర్ అసిస్టెంట్ | గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయము నుండి ఎదైన డిగ్రీ (గ్రాడ్యుయోషన్) ఉత్తీర్ణత. | 01- జనరల్ | - | - | - | 01 |
| 3 | ప్రిన్సిపాల్, కర్నూలు మెడికల్ కాలేజి, కర్నూలు | ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్- II | SSC + 2years course in Diploma in MLT (or) 1year LT Course after Intermediate/ BSC with BZC in 1st Class/BSC Life Science in 1st Class with PG Diploma in MLT issued by recognized institutions/Intermediate Vocational Course MLT with 1year clinical training apprentice inn recognized institutions. | 01- జనరల్ | - | - | - | 01 |
| 04 | | జూనీయర్ స్టేనో | (1)గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయం నుండి ఎదైనా డీగ్రీ (గ్రాడ్యుయోషన్) ఉత్తీర్ణత మరియు టైపు రైటింగ్ ఇంగ్లీష్ మరియు తెలుగు నందు హైయ్యర్ గ్రేడ్ ఉత్తీర్ణత. (2) షార్ట్‌హ్యాండు ఇంగ్లీష్ లోయర్ గ్రేడ్ నందు ఉత్తీర్ణత | 01- జనరల్ | - | - | - | 01 |

| క్రమ సంఖ్య | డిపార్టుమెంట్ పేరు | పోస్టుల వివరములు | విద్యార్హత | అంధులు | బధిరులు | శారీరక దివ్యాంగులు | యం.డి. (ఆటిజం, మేధోవైకల్యం, నిర్దిష్ట అభ్యాసం వైకల్యం, మానసిక అనారోగ్యం, బహుళ వైకలక్యము) | మొత్తము |
|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) |
| 5 | జిల్లా సహకార అధికారి కార్యాలయం, కర్నూలు | జూనియర్ అసిస్టెంట్ | గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయము నుండి ఎద్దైన డిగ్రీ (గ్రాడ్యుయేషన్) ఉత్తీర్ణత. | 01-జనరల్ | - | - | - | 01 |
| 6 | డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ అఫీసరు, జిల్లా పరిశ్రమల సెంటర్, కర్నూలు. | టైపిస్టు | (1)గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయం నుండి ఎదైనా డిగ్రీ (గ్రాడ్యుయేషన్) ఉత్తీర్ణత. (2) టైపు రైటింగ్ ఇంగ్లీష్ మరియు తెలుగు నందు హైయ్యర్ గ్రేడ్ ఉత్తీర్ణత. | 01-జనరల్ | - | - | - | 01 |
| 7 | జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్,కర్నూలు. | జూనియర్ ఆడిటర్ | గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయము నుండి ఎద్దైన డిగ్రీ (గ్రాడ్యుయేషన్) ఉత్తీర్ణత. | - | - | 01-జనరల్ | - | 01 |
| 8 | సూపరిన్‌టెండింగ్ ఇంజనీరు మరియు డి.బ్యూ.ఆర్.ఒ., తెలుగు గంగ ప్రాజెక్టు సర్కిల్, నంద్యాల | జూనియర్ అసిస్టెంట్ | గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయము నుండి ఎద్దైన డిగ్రీ (గ్రాడ్యుయేషన్) ఉత్తీర్ణత. | - | 01-జనరల్ | - | - | 01 |
| 9 | సూపరిన్‌టెండింగ్ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ సర్కిల్, అనంతపురము | టైపిస్టు | (1)గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయం నుండి ఎదైనా డిగ్రీ (గ్రాడ్యుయేషన్) ఉత్తీర్ణత. (2) టైపు రైటింగ్ ఇంగ్లీష్ మరియు తెలుగు నందు హైయ్యర్ గ్రేడ్ ఉత్తీర్ణత. | 01-జనరల్ | - | - | - | 01 |
| | | | **మొత్తము** | **06** | **01** | **02** | **00** | **09** |

**డి.యస్.సి. పరిధిలోకి రాని ఉద్యోగాల సంఖ్య : (08) వాటి అవసరమైన విద్యార్హతలు :**

| క్రమ సంఖ్య | డిపార్టుమెంట్ పేరు | పోస్టుల వివరములు | విద్యార్హత | అంధులు | బధిరులు | శారీరక దివ్యాంగులు | యం.డి. (ఆటిజం, మేధోవైకల్యం నిర్దిష్ట అభ్యాసం వైకల్యం, మానసిక అనారోగ్యం, బహుళ వైకల్యము) | మొత్తము |
|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) |
| 1 | జిల్లా సహకార అధికారి కార్యాలయం, కర్నూలు | ఆఫీస్ సబార్డినేట్ | 7వ తరగతి ఉత్తీర్ణత | - | 01-జనరల్ | - | - | 01 |
| 2 | ప్రిన్సిపాల్, కర్నూలు మెడికల్ కాలేజి, కర్నూలు | ల్యాబ్ అటెండెంట్ | (1) యస్.యస్.సి. (10వ తరగతి) ఉత్తీర్ణత/తత్సమానమైన ఉత్తీర్ణత. (2) ల్యాబ్ అటెండెంట్ కోర్సు నందు ఉత్తీర్ణత లేదా ఇంటర్‌మీడియట్ (ల్యాబ్ అటెండెంట్ ఒకేషనల్ కోర్సు) ఉత్తీర్ణత ఇంటర్ మీడియట్ బోర్డు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముచే నిర్వహించబడిన లేదా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపు పొందిన విద్యా సంస్థల నుండి ఉత్తీర్ణత పొంది ఉండాలి. | - | - | 01-జనరల్ | - | 01 |
| 3 | | ఆఫీస్ సబార్డినేట్ | 10వ తరగతి ఉత్తీర్ణత | - | 01-జనరల్ | - | - | 01 |
| 4 | ప్రిన్సిపాల్, యస్.జి.పి.ఆర్. గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజి, కర్నూలు. | ఆఫీస్ సబార్డినేట్ | 7వ తరగతి ఉత్తీర్ణత | 01-జనరల్ | - | - | - | 01 |
| 5 | | వాచ్‌మెన్ | 5వ తరగతి ఉత్తీర్ణత | 01-జనరల్ | - | - | - | 01 |
| 6 | చీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం, కర్నూలు | ఆఫీస్ సబార్డినేట్ | 7వ తరగతి ఉత్తీర్ణత | - | 01-జనరల్ | - | - | 01 |
| 7 | కమీషనరు, నంద్యాల మున్సిపాలిటి,నంద్యాల | క్లీనర్ | 7వ తరగతి ఉత్తీర్ణత | 01-జనరల్ | - | - | - | 01 |
| 8 | | నైట్ వాచ్‌మెన్ | 7వ తరగతి ఉత్తీర్ణత | 01-జనరల్ | - | - | - | 01 |
| | | | **మొత్తము** | **04** | **03** | **01** | **00** | **08** |

ఆఫ్‌లైన్ నిర్ణీత ధరఖాస్తు, అర్హతలు, నియమ నిబంధనలు మరియు ఇతర వివరములు www.kurnool.ap.gov.in మరియు www.nandyal.ap.gov.in నందు ఉంచబడినది. మరింత సమాచారము కొరకు సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల మరియు వయో వృద్ధుల సంక్షేమశాఖ, కలెక్టరు కాంప్లెక్స్, కర్నూలు వారి కార్యాలయపు దూరవాణి నెం. 08518-277864ను సంప్రదించగలరు.

Digitally signed by
Attada Siri
Date: 14-03-2026
17:17:24

A.SIRI, IAS
జిల్లా కలెక్టరు,
కర్నూలు.

# బ్యాక్‌లాగ్ ధరఖాస్తుకు నియమావళి

- వయస్సు 01.07.2025 నాటికి 18 సంవత్సరాలు పైబడి 52 సంవత్సరాలు వున్న వారు మాత్రమే అర్హులు.
- వికలత్వము : ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఒ.యం.యస్.నెం. 31 స్త్రీ మరియు శిశు విలాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమశాఖ తేది:. 01.12.2009ని అనుసరించి, సదరం ధృవీకరణ పత్రం మెడికల్ బోర్డుచే ధృవీకరించబడిని అంధులు మరియు శారీరక దివ్యాంగులకు 40 మరియు అపైన వికలత్వము కలిగిని అభ్యర్ధులు, బధిరుల క్యాగిరికి సంబంధించిన వారికి 55% మరియు ఆపైన వికలత్సము వున్న బధిరులు మాత్రమే అర్హులు (RPwD Act. 2016).
- ఎంపిక ప్రక్రియ : పై తెలుపబడిని డి.యస్.సి. పరిధిలోని ఉద్యోగాలకు ప్రభుత్వ ఉత్తర్వుల జి.ఒ.యం.యస్. నెం.74 సాధారణ పరిపాలన (సర్వీసెస్-ఎ) డిపార్టుమెంటు తేది: 14.07.2007 ప్రకారము సదరు ఉద్యోగానికి నిర్దేశించబడిన విధార్యర్హతల నందు అత్యధిక మార్కుల శాతము పొందిన వారిని 1:2 ప్రకారం ఎంపిక చేయడం జరుగుతుంది.
- పై తెలుపబడిని డి.యస్.సి. పరిధిలోనికి రాని ఉద్యోగాలకు ఈ క్రింది అంశాలను పరిగణలోనికి తీసుకొని వాటిని క్రోడికరించి నిర్దేశించిన వాటిలో అత్యధిక మార్కులు పొందిన వారు ఎంపిక చేయబడుదురు.
  వయస్సుకు = 20 మార్కులు,
  వికలతానికి = 20 మార్కులు,
  ఎంప్లామెంట్ సీనియారిటికి = 10 మార్కులు,
  మొత్తం = 50 మార్కులకు.
- మెరిట్ లిస్టు నందు మొదటి, రెండు స్ధానాలలో వచ్చిన వారిని వికలత్వానికి సంబంధించిన అప్పిలేట్ మెడికల్ బోర్డు, విశాఖపట్టణం వారికి ఖచ్చితమైన వికలత్వపు శాతమును నిర్ధారించుటకు పంపడము జరుగుతుంది. అట్టి అభ్యర్థులకు ఎటువంటి టి.ఎ., డి.ఎ. ఈ కార్యాలయము నుండి చెల్లిచబడదు. అప్పిలేట్ మెడికల్ బోర్డు వారు ధృవీకరించిన వికలత్వపు శాతాన్ని పరిగణలోనికి తీసుకొని వారు పొందిన మార్కులు పెరగడం గాని తగ్గడం గాని జరగవచ్చు. అప్పిలేట్ ట్రిబ్యూనల్/మెడికల్ బోర్డు వారు ధృవీకరించిన అంగవైకల్య శాతమునే పరిగణలోనికి తీసుకొని నియామకం చేయబడును.
- వికలత్వానికి సంబంధించి అప్పిటేట్ మెడికల్ బోర్డు, విశాఖపట్టణం వారి నుండి వచ్చిన రిపోర్టులో వికలత్వపు శాతము తగ్గినచో (మెరిట్‌లిస్టు నందు వెయిటెజ్ మార్కులు తగిగనచో) తదుపరి వ్యక్తిని మెరిట్ ప్రతిపాదికన అప్పిలేట్ మెడికల్ బోర్డుకు పంపడము జరుగుతుంది.
- విద్యా అర్హతల ధృవీకరణ పత్రములు కూడా సంబంధిత అధికారులకు నిజ నిర్ధారణ కొరకు పంపడం జరుగుతుంది. ఇందులో విద్యార్హతల ధవీకరణ పత్రములు నిజనిర్ధారణ రుజవు కాని యెడల అట్టి అభ్యర్ధి ధరఖాస్తును తిరస్కరించి తదుపరి వ్యక్తిని పరిగణలోనికి తీసుకోవడం జరుగుతుంది.
- ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఒ.యం.యస్.నెం.52 ఎల్ఇటి డిపార్ట్‌మెంట్, తేది: 19.04.2012 ప్రకారము ఉద్యోగ ప్రకటన తేది నాటికి అభ్యర్థులు తమ పేరును జిల్లా ఉపాధికార్యాలయము నందు నమోదు చేసుకొని ఉంచవలెయును.
- విధ్యార్హతలలో పొందిన మార్కుల శాతము ఏదేని ధరఖాస్తుదారునికి సమానముగా వచ్చిన యెడల వారిలో అత్యధిక శాతము వికలత్వము కలిగిన వారికి ప్రాధాన్యత కల్పించబడును.
- డి.యస్.సి. మరియు ఒ.డియస్.సి. పరిధిలోని ఉద్యోగాలకు అంధులు మరియు బదిరులైన వారు ఇతర జిల్లాలో ప్రత్యేక పాఠశాల నందు విద్యనభ్యసించిన వారు ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య. 104, తేది: 24.03.2000 సాధారణ పరిపాలన (యస్..పి.ఎఫ్. - ఎ) శాఖ ప్రకారము అంధుల మరియు బధిరుల స్ధానిక నివాసము నిర్ణయించబడును. అభ్యర్ధి వారి తల్లి, తండ్రుల స్ధానిక నివాస ధృవీకరణ పత్రము జత పరచవలెను.
- డి.యస్.సి.పరిధిలోనికి రాని ఉద్యోగాలకు అంధులు 5వ తరగతి / 7వ తరగతి అర్హత లేకున్నా 10వ తరగతి నేరుగా చదివినట్లైయితే పైన పేర్కొన ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకొన వచ్చును. కాని 5వ తరగతి / 7వ తరగతి అర్హత ఉన్న అభ్యర్థులు లభ్యము కాని పక్షమున మాత్రమే వీరి ధరఖాస్తులు ఎంపికకు పరిశీలించబడును.
- పైన పేర్కొన్న ఉద్యోగాలకు ఎంపిక ప్రాతిపదికనే కాకుండా ఎంపిక నాటికి ప్రభుత్వము వారిచే జారీ చేయబడు ఉత్తర్వుల మేరకు లోబడి ఉండును.
- రూల్ ఆఫ్ రిజర్వేషన్ జనరల్, ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య. 77, తేది: 02.08.2023ని అనుసరించి నిర్దేశించడమైనది.
- ఒక అభ్యర్ధి ఒకటి కన్నా ఎక్కువ పోస్టులకు ధరఖాస్తు చేయదలచిన ప్రతి పోస్టునకు విడివిడిగా ధరఖాస్తు చేయవలెయును.
- ఈ నోటిఫికేషన్ పూర్తి వివరాలు **www.kurnool.ap.gov.in** మరియు **www.nandyal .ap.gov.in** నందు వుంచడమైనది.

➢ సదరు నోటిఫికెషన్ పూర్తిగా చదివి మీ అర్హతలను సరిచూచుకొని నియమ నిబంధనలకు లోబడి అభ్యర్థులు నిర్ణీత ధరఖాస్తు ఫారమును పూరించవలెను.

1) అభ్యర్థి పూర్తి పేరు. 2) తండ్రి పేరు. 3) పూర్తి చిరునామా(పిన్‌కోడ్‌తో సహా). 4)ఏ విధమైన దివ్యాంగులు(%తో సహా). 5) పుట్టిన తేది. 6) వయస్సు.(01-07-2025 నాటికి 52 సంవత్సరములు లోపు ఉండవలయును). 7) లింగము (స్త్రీ /పురుష) 8) విద్యార్హతలు: (ఎ) ధరఖాస్తు చేసుకొన్న ఉద్యోగానికి సంబందించిన అర్హత మార్కులు మాత్రమే). (బి) సాంకేతిక విద్యార్హతలు. 9) కులము 10) ఎంప్లాయ్‌మెంటు కార్డు నెం. మరియు రిజిష్టర్డ్ తేది 11) ఎంప్లాయ్‌మెంట్ కార్డు 30-06-2025 నాటికి పూర్తి అయిన సంవత్సరాలు. 12) ఫోన్ నెం/సెల్ నెం. 13) నేటివిటి: (అ) స్వంత జిల్లా. (బి) 1వ తరగతి నుండి 10వ తరగితివరకు చదివిన వివరాలు : విద్యా సంవత్సరము, పాఠశాల పేరు మరియు చిరునామా, తరగతి. 14) ఇతర వివరాలు. తప్పులు లేకుండా ఆఫ్‌లైన్ నందు నిర్ణీత సదరు ధరఖాస్తును ప్రింట్ రూపేణ తీసుకొని ధరఖాస్తుకు ఇటీవల తీయించిన పాస్ పోర్టు సైజ్ ఒక ఫోటోను ధరఖాస్తుకు అతికించి, ముందు భాగంలో ఇంకుతో అభ్యర్థి సంతకం చేయాలి మరొక ఫోటో ధరఖాస్తుకు పిన్ చేయాలి. ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, విధ్యార్హత ధృవీకరణ పత్రాలు, ఎంప్లాయ్‌మెంట్ కార్డు, స్థిరనివాస ధృవీకరణ(నేటివిటి), వైద్య ధృవీకరణ పత్రము(సదరం)తో పాటు బధిర అభ్యర్థులు అడియోగ్రామ్ చార్టు(రిపోర్టు), ఇతర జిల్లాలో ప్రత్యేక పాఠశాల నందు విద్యనభ్యసించిన(అంధులు మరియు బధిరులు) వారి తల్లిదండ్రులు స్థిర నివాస ధృవీకరణ పత్రం జత చేసి గెజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయించి నిర్ణీత తేది:31-03-2026 సాయంత్రం 5.00 గంటలలోపు సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల మరియు వయో వృద్ధుల సంక్షేమశాఖ, కలెక్టర్ కాంప్లెక్స్, కర్నూలు వారికి అందే విధంగా కవర్‌పై విభిన్న ప్రతిభావంతులు (దివ్యాంగుల) బ్యాక్‌లాగ్ పోస్టుకు ధరఖాస్తు అని వ్రాసి రిజిస్టర్ పోస్టు ద్వారా గాని, వ్యక్తి గతంగా కాని ఈ కార్యాలయమునకు అందజేయ వలెయును.గడువు ముగిసిన తదుపరి సమర్పించబడే ఎలాంటి ధరఖాస్తులు,ధృవపత్రములు స్వీకరించబడవు.

➢ ఇది వరకే ప్రభుత్వ ఉద్యోగులైన అభ్యర్థులు ఈ ప్రకటననుసరించి ధరఖాస్తు చేసుకొనదలిచినచో వారిపై అధికారి యొక్క అనుమతి పత్రముతో మాత్రమే ధరఖాస్తు చేసుకొనవలెను. లేని యెడల ధరఖాస్తు తిరస్కరించబడును.

➢ అభ్యర్థి చిరునామా మార్పులో గాని లేదా తపాల శాఖ వారి ఆలస్యమునకు గాని శాఖపరంగా ఎటువంటి బాధ్యత వహించబడదు.

➢ పై తెల్పిన పోస్టులు సందర్భానుసారంగా లభ్యతను బట్టి పెరగవచ్చును లేదా తగ్గవచ్చును లేదా ప్రకటన రద్దు చేయుటకు సర్వ అధికారములు జిల్లా కలెక్టర్, కర్నూలు వారికి కలవు.

➢ తప్పుడు సమచారం / ధృవపత్రాలు సమర్పించిన వారిపై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు చేపట్టబడునని మరియు నియామకం ఏదేని జరిగిన యెడల అది రద్దు పరచబడును.

➢ పైన పేర్కొనబడిన వివరములు అన్నియు నాకు తెలిసినంత వరకు యదార్థతమైనవి. వీటిలో ఎమైనా అసత్యమని తేలినచో మీచే గైకొనబడు ఎలాంటి చర్యకైన బాధ్యత సహించెదను అని వ్రాసి అభ్యర్థి సంతకం తప్పని సరిగా కుడివైపు క్రింది భాగము నందు చేయవలెయును.

**గమనిక:** అభ్యర్థులు పూరించిన ధరఖాస్తు పారంను సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల మరియు వయో వృద్ధుల సంక్షేమశాఖ, కర్నూలు వారి కార్యాలయా పని దినములలో సమర్పించవలెయును.

A.SIRI, IAS
**జిల్లా కలెక్టరు,**
**కర్నూలు.**

Digitally signed by
Attada Siri
Date: 14-03-2026
17:16:51